ప్రపంచ మేధావి డాక్టర్ అంబేడ్కర్

● వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా భారతరత్న అంబేడ్కర్ జయంతి
● నివాళులర్పించిన ఎమ్మెల్సీ హనుమంతరావు, వేమారెడ్డి


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడుతున్న దొంతిరెడ్డి వేమారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

మంగళగిరి: సమ సమాజ కృషీవలుడు, ప్రపంచ దార్శనీకుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పేర్కొన్నారు. నగర పరిధిలోని ఆత్మకూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేమారెడ్డి మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ అంబేడ్కర్ బాటలో నడిచి, రాష్ట్రంలో మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల్లో సమన్యాయానికి కృషి చేశారన్నారు. రాష్ట్ర నడిబొడ్డున విజయవాడలో 209 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. అగ్రకుల అహంకారులు అది తట్టుకోలేక జగన్‌మోహన్‌రెడ్డి పేరును శిలాఫలకం నుంచి తొలగించి అప్రతిష్టను మూటగట్టుకున్నారన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ సమ సమాజం కోసం అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమన్యాయం కొరకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పార్టీ కన్వీనర్ ఆకురాతి రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు, జిల్లా కార్యదర్శులు మల్లవరపు సుధారాణి, ఈపూరి ఆదాం, రూరల్ కన్వీనర్లు నాలి వెంకటకృష్ణ, అమరా నాగయ్య, బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు తాడిబోయిన సుబ్బారావు, కట్టెపోగు భూషణం, మాజీ కౌన్సిలర్లు సంకె సునీత, కలకోటి స్వరూపారాణి, దర్శి విజయశ్రీ, నాయకులు గౌస్, మాబు, సాలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

మంగళగిరి టౌన్: దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ మతోన్మాదుల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీపీఎం నాయకులు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం సీపీఎం పట్టణ కమిటీ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగానికి కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వం పొంచి ఉందన్నారు. కేంద్ర పాలకులు రాజ్యాంగాన్ని మార్చడానికి పూనుకున్నారని, దేశంలో మైనార్టీలకు భద్రత లేకుండా పోయిందన్నారు. బీజేపీకి అంబేడ్కర్ జయంతి జరిపే హక్కు లేదని విమర్శించారు. అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, పట్టణ కార్యదర్శి వీవీ జవహర్ లాల్, గుంటూరు జిల్లా నాయకులు యస్‌యస్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు..

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ తాడేపల్లి ఎస్సీ కన్వీనర్ చిలకోటి శ్రీనివాస్ మధు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి హాజరై పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేషన్ కార్యాలయం వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, ఏకలవ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి మేకా వెంకట రామిరెడ్డి, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి గంగాధరరావు, నియోజకవర్గ స్థాయిలో వివిధ విభాగాల కన్వీనర్లు పిచ్చిమళ్ల సుబ్బారావు, పల్లపాటి సురేష్, బాలసాని దేవసుందరం (అనిల్) షేక్ హుస్సేన్, వికాస్, మాజీ కౌన్సిలర్లు మైనార్టీ సెల్ నాయకులు ఎండీ గోరే పాల్గొన్నారు.

కుంచనపల్లిలో...

తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లి గ్రామం, వైఎస్సార్ సీపీ కార్యాలయాల్లో రూరల్ పార్టీ అధ్యక్షుడు అమరా నాగయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళురల్పించారు. పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ చిలకయ్య, బిరుదుగడ్డ విజయేంద్రరావు, మిరియాల రాంబాబు, కూరపాటి సాంబిరెడ్డి, బిరుదుగడ్డ ఏసోబు, నల్లపు రాంబాబు, నల్లపు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి పీఎస్‌లో...

తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ కల్యాణ్‌రాజు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ కల్యాణ్ రాజు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళురల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాసరావు, ఖాజావలి, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో....

తాడేపల్లి పట్టణ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

తాడేపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు టంకసాల ఈశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, ప్రకాష్‌నగర్, గాంధీనగర్‌లో, కాశీనాయన ఆశ్రమంలో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వల్లూరు శివరామకృష్ణ, తాడేపల్లి పట్టణ కోశాధికారి వల్లభాపురపు గిరినాగకృష్ణ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో....

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద వున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేకా అమరరారెడ్డి భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బొందలపాటి ప్రభాకర్, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కోట బాబూరావు, వేముల దుర్గారావు, డి.దశరథ రామిరెడ్డి, వై.బర్నబాస్, రామారావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి..

మంగళగిరి: నగరంలో పలు ప్రాంతాలలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం రూరల్ స్టేషన్, కాజ, నిడమర్రు, ఆత్మకూరు గ్రామాలలో రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. నేటి యువత అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఆత్మకూరులో ..

నగర పరిధిలోని ఆత్మకూరు సచివాలయం వద్ద అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, విగ్రహ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెదవడ్లపూడిలో ..

నగర పరిధిలోని పెదవడ్లపూడిలో సోమవారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. మార్కెట్ యార్డు చైర్మన్ జువ్వాది కిరణ్ చందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. మాదల రమేష్, యేళ్ళ శివరామయ్య, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో...

తాడికొండ: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం తాడికొండ, తుళ్ళూరు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. తాడికొండ పోలీస్ స్టేషన్ కూడలిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి సర్పంచ్ తోకల సరోజినీ, నరసింహారావు దంపతులతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వంగా పోలారెడ్డి, మల్లంపాటి రాఘవరెడ్డి పలువురు నాయకులు గజమాలతో విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకుల చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు ధూళిపాళ్ళ నాగేశ్వరరావు, విగ్రహ కమిటీ అధ్యక్షుడు కె.ఆనందరాజు, మాజీ పార్టీ అధ్యక్షుడు షేక్ జుబేర్, పలు విభాగాల వైఎస్సార్ సీపీ నాయకులు బాకి వెంకటస్వామి, బోడపాటి ధర్మరాజు, గుంటి రఘువరన్, పుట్టి సుబ్బారావు, కర్రి రవిపాల్, గద్దె రూబేన్, షేక్ అజీస్, మల్లంపాటి చంద్రశేఖర్ రెడ్డి, మిక్కిలి ప్రేమ్‌కుమార్, కర్రి సురేష్, పాగళ్ళ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.


తాడికొండలో అన్నదానం నిర్వహిస్తున్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహ కమిటీ, వైఎస్సార్ సీపీ నాయకులు

పెదపరిమిలో..

పెదపరిమి గ్రామంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ దావులూరి పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మున్నంగ కోటేశ్వరరావు, పత్రా నాగలింగం, కావూరి నరేష్, మున్నంగి శంకర్, సీహెచ్ సాంబశివరావు, ఎ.మోజేస్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బాలవజ్రబాబు, జెడ్పీటీసీ కత్తిరేణమ్మ, నాయకులు


అమీనాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు

ఫిరంగిపురం: మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు అన్నారు. మండలకేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా శాంతిపేట వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బాల వజ్రబాబు మాట్లాడుతూ అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. బడుగు, బలహీన వర్గాలవారికి 85శాతం మందికి సంక్షేమ పథకాలను వైఎస్ జగన్ అందించారన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, కె.చిన్నపురెడ్డి, పెరికల చిన్నా, డి.సురేష్, చేవూరి రామమోహన్‌రెడ్డి, డి. మెల్కియా, పి.జోసఫ్‌కుమార్, బి.అంజిరెడ్డి, మస్తాన్‌వలి, ఇశ్రాయిల్, కె.ప్రవీణ్‌రెడ్డి, సంజీవరెడ్డి, పుల్లారావు, సాగర్, టి.డేవిడ్, సాల్మన్, తిరుపతయ్య, టి.కృష్ణ, సుబాని, సయ్యద్‌లు పాల్గొన్నారు.

● మండలంలోని అమీనాబాద్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పి.బాబురావు, నాయకులు పాల్గొన్నారు.

● స్థానిక ఫిరంగిపురంలోని పంచాయతీ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి సర్పంచ్ మేడాబాబు, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మయ్యలు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా జయంతి వేడుకలు


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ ఆటో వర్కర్స్ యూనియన్


అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆత్మీయ విందును ప్రారంభిస్తున్న పట్టణ సీఐ వినోద్‌కుమార్

మంగళగిరి టౌన్: ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం మంగళగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.

చరిత్ర ఉన్నంతకాలం అంబేడ్కర్ పేరు శాశ్వతం....

చరిత్ర ఉన్నంతకాలం డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు శాశ్వతంగా ఉంటుందని, అంబేడ్కర్ మనందరివాడని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్‌బాషా అన్నారు. సోమవారం ఎంటీఎంసీ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ అధికారులు పాల్గొన్నారు. మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ వినోద్‌కుమార్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఐలు హరిబాబు, రవీంద్రనాయక్, క్రైమ్ సిబ్బంది బాబూరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జీవనసాగర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర పరిధిలోని రాష్ట్ర బీసీ సంఘం కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో....

కొత్తబస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, యూనియన్ నాయకుడు కాంతారావు, యూనియన్ అధ్యక్షుడు శ్రీరాములు, కార్యదర్శి చిట్టిబాబు పాల్గొన్నారు.

మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న మోదీ

కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి బదులుగా తన మనువాద రాజ్యాంగాన్ని తీసుకువస్తోందని సీపీఐ నాయకులు అన్నారు. డాక్టర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణ పరిధిలోని సీపీఐ కార్యాలయం నుంచి బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వరకు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు చిన్ని తిరుపతయ్య, ప్రభాకర్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆర్మీ ట్రస్ట్, ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా గౌతమ బుద్ధ రోడ్‌లో వున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద సుమారు 500 మందికి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా పట్టణ సీఐ వినోద్ కుమార్ హాజయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆర్మీ సెక్రటరీ గరికముక్కు డేవిడ్, జాయింట్ సెక్రటరీ గోవిందరాజు, ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ కార్యదర్శి కారుమంచి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో అంబేడ్కర్ జయంతి


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్‌పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగానిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ ఒకేతాటిపై నడిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని అన్నారు. భారతజాతి గర్వించదగిన మహనీయుడు, దళిత అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేడ్కర్ అని కొనియాడారు. వర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, ఎంహెచ్ఎస్ఐఆర్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, కేఎల్‌యూ కేంద్ర గ్రంథాలయ సంచాకులు డాక్టర్ తాతారావు, బీఏ ఉప విభాగాధిపతి డాక్టర్ అనిల్, డాక్టర్ ఆర్.సుభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.


తాడేపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి


తాడేపల్లి పీఎస్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఐ కల్యాణ్ రాజు


అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న సీపీఎం నాయకులు


రూరల్ స్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు


తాడికొండ పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్, నాయకులు

మహనీయుడు అంబేడ్కర్

దుగ్గిరాల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం దుగ్గిరాల మండలంలో ఘనంగా జరిగాయి. తుమ్మపూడిలోని ఆర్‌సీఎం చర్చి దగ్గర విగ్రహానికి జెట్టి బాలరాజు, డి. చిరంజీవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుగ్గిరాలలో టీడీపీ ఆధ్వర్యంలో జరిగి కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన, కె.శ్రీఅనిత, జి.వెంకటరావు, మాజీ ఎంపీపీ ఝాన్సీ రాణి పాల్గొన్నారు. దుగ్గిరాలలో సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జి.శ్రీనివాస రావు, వై.బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

రేవేంద్రపాడులో వేడుకలు..

రేవేంద్రపాడు గ్రామంలో జరిగిన డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ గ్రామ సర్పంచ్ పలుకూరి మేరిమ్మ, పి.స్వామియేలు, ఎం.రత్నం, ఎం.రవి కుమార్, కె.రామారావు, షేక్.బాజి, శికా సుబ్బారావు, కొప్పుల మహేష్, మురళి, వి.రాజేష్, వంశీకృష్ణ తదితరులు డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. సాయంత్రం 6 గంటలకు యువకులు డీజె బాక్స్‌లతో అంబేడ్కర్ పాటలతో ఉత్సాహంగా ర్యాలీ చేశారు.


రేవేంద్రపాడులో అంబేడ్కర్ విగ్రహం ఊరేగింపు


రేవేంద్రపాడులో నివాళులర్పిస్తున్న నేతలు

క్లుప్తంగా

స్కేటింగ్ పోటీల్లో హాశిష్‌కు రెండు పతకాలు



తాడేపల్లి రూరల్: ఈనెల 11 నుంచి 17 వరకు పంజాబ్ రాష్ట్రంలోని మొహాలిలో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న సెకండ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో తాడేపల్లి డోలాస్ నగర్‌కు చెందిన మెరుగుపాల హాశిష్ రెండు పతకాలు సాధించాడు. ఆదివారం జరిగిన పోటీల్లో సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ పి.సత్యనారాయణ ఒక సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో 5 రాష్ట్రాలకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులు పాల్గొన్నారని, గుంటూరు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ తరఫున ఆంధ్రప్రదేశ్ నుంచి హాశిష్ పోటీల్లో పాల్గొని 12–15 సంవత్సరాల విభాగంలో ఇన్‌లైన్, ఫ్రీ స్టైల్‌లో సిల్వర్ మెడల్, సోలో డ్యాన్స్‌లో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా హాశిష్‌కు రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి థామస్, సభ్యులు నీలిమ, శ్రీకాంత్‌రెడ్డి, హరిబాబులు అభినందనలు తెలిపారు.

స్పీడ్ బ్రేకర్లపై మార్కింగ్



మంగళగిరి టౌన్: మంగళగిరి నగర పరిధిలోని గౌతమ బుద్ధ రోడ్, ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లపై సోమవారం ఉదయం మార్కింగ్ పనులను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు చేపట్టారు. ఇటీవల ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లపై ఎలాంటి మార్కింగ్ లేకపోవడంతో ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంపై వెళుతున్న దంపతులు అదుపు తప్పి వాహనంపై నుంచి కిందపడ్డారు. దీంతో వారికి స్వల్పగాయాలు అయ్యాయి. ఈ ఘటనపై స్పందించిన నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్లపై పెయింటింగ్‌తో మార్కింగ్ చేయించారు.

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి



మేడికొండూరు: మండలంలోని పేరేచర్లలో సోమవారం జిల్లా రైతు సంఘం కార్యదర్శి కె.అజయ్ కుమార్ మిర్చి రైతుల సమస్యల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిర్చి కౌలు రైతు కరీముల్లా నాలుగు ఎకరాల మిర్చిని సాగు చేసినట్లు తెలిపాడు. ఇప్పటికీ ఎకరానికి 20 క్వింటాళ్లు దిగుబడి వచ్చినప్పటికీ అతనికుటుంబ ఖర్చులు, కౌలు, వ్యవసాయ ఖర్చులు మిర్చి కోత ఖర్చులు అన్నీ కలిపి రూ 3.20 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని నాయకులకు విన్నవించాడు. మండలంలోని పలు గ్రామాల్లో 85 శాతం కౌలు రైతులు సాగు చేస్తున్న మిర్చి పంట ఈ క్రాపింగ్ జరగలేదని పలువురు కౌలు రైతులు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ మిర్చి కౌలు రైతుల పరిస్థితి దయనీయమైన స్థితిలో ఉందన్నారు. కౌలుదారులందరికీ ఈ- క్రాపింగ్ జరక్క ప్రైవేటు మార్కెట్‌కు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో ఇదే రకం మిర్చి రూ.20 వేలకు విక్రయించారని తెలిపారు. ఈ సంవత్సరం ఎకరా మిర్చి పంట సాగుకు ఒక్కో రైతుకు రైతు రూ 1.50లక్షలు వరకు అప్పుల్లో కూరుకు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. పాలకపక్షం మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారి ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న ఉదయం 8 గంటలకు గుంటూరు మిర్చి యార్డు వద్ద జరిగే ధర్నాకు మిర్చి రైతులందరూ రావాలని పిలుపునిచ్చారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల రామకృష్ణ, మండల సీఐటీయూ కార్యదర్శి ఎస్ఎం బాషా, పలువురు మిర్చి కౌలు రైతులు పాల్గొన్నారు.

ఏసీసీ కార్మికులకు న్యాయం చేయాలి



తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురం ఏసీసీ కార్మికులకు మంత్రి నారా లోకేష్ న్యాయం చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకుడు కూరపాటి స్టీవెన్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కార్మికుల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టప్రకారం తమకు న్యాయంగా రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తన తాత తుపాకుల నాగేశ్వరరావుకు బకాయి ఇప్పించాలని కోరుతూ చిన్నారి చరిత్రశ్రీ ఆద్య పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ఇశ్రాయిల్, సుబ్బారావు, బాషా, లక్ష్మీ, ఇమాంబి, ప్రసాద్, హగ్గయ్య, గురవయ్య, బేబమ్మ తదితరులు పాల్గొన్నారు.